అకాల వర్షం.. అపార నష్టం

మక్తల్: పాండొడ్డిలో తడిసిన వడ్లను నీటిలో నుంచి తీస్తున్న రైతు దంపతులు

మాగ నూరు, ఏప్రిల్ 27 : మాగనూరు, కృష్ణ మండలాల్లో అకాల వర్షానికి రైతులకు అపార నష్టం వాటిలిందని మాగనూరు, కృష్ణ మండల రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన పిడుగులతో కూడిన భారీ వర్షానికి ఆయా మండలాల రైతులు వివిధ పంట పొలాల్లో, రైతువేదికల్లో, కల్లాల్లో ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని అకాల వర్షానికి కాపాడు కోలేకనాన అవస్తులు పడుతున్నారు. సకాలంలో రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడంతో ఉమ్మడి మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురుగాలతో కూడుకున్న భారీ వర్షం కురవడంతో మాగ నూరు, కృష్ణ మండలాల్లోని గ్రామాల్లో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరి గిపడి గ్రామ ప్రజలకు నానా అవస్థలు ఏర్పడినట్లు తెలిపారు. 33 కేవీలైన్‌చెట్లు విరగడంతో 12 స్తంభాలు విరిగి పడడంతో ఉమ్మడి మండలాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను సకాలంలో ఆదుకోవాలని ఇంకొంత మంది రైతులకు గన్నీ బ్యాగులు సకాలంలో అందజేసి ఈ అకాల వర్షాల నుంచి రైతులను కాపాడాలని రైతులు కోరారు.

చెట్టుపడిన వైనం

పిడుగుపాటుకు ఎద్దు, ఆవు మృతి

మాగ నూరు/కృష్ణ, ఏప్రిల్ 27: మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలంలో ఆవు, ఎద్దు మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికులు కథనం మేరకు ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో మాగ నూరు మండల కేంద్రానికి చెందిన దండు శీను ఎద్దులను పొలంలో కట్టేసి ఉండడంతో ఒక్కసారిగా పిడుగుపాటుకు ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని దండు శ్రీనివా సులు తెలిపారు. అలాగే కృష్ణ మండలంలోని కాందొడ్డి గ్రామానికి చెందిన నూకల ఆయప్పకు చెందిన ఆవు పొలంలో పిడుగుపాటుకు గురై చని పోయిందని బాధితులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- 12 తులాలు బంగారం తస్కరణ

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 27 : మున్సిపాలిటీ పరిధిలోని అశోక్‌నగర్ కాలనీలో ఓ తాళం వేసిన ఇంట్లో తాళాన్ని విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు 12తులాలు బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన ఘటన జడ్చర్లలో చోటు చేసుకున్నది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో నివాస ముంటున్న శ్రీనివాసమూర్తి అనే వ్యక్తి ఈనెల 26వ తేదీ సాయంత్రం తన కుమార్తె ఉద్యోగరిత్యా నాగపూర్ వెళ్తున్న నేపథ్యంలో ఇంటికి తాళం వేసి తన భార్యతో కలసి హైదరాబాద్‌కు వెళ్లాడు. తిరిగి అతను అదేరోజు అర్ధరాత్రి ఇంటి కొచ్చి చూసేసరికి ఇంటితాళం కప్పు విరిగి, ఇంట్లోని సామాన్లు చిందరపడి ఉండటాన్ని గుర్తించాడు. వెంటనే 100 డయల్ చేసి సమాచార మివ్వగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. ఆదివారం ఉదయం సీఐ కమలాకర్ ఘటన ప్రాంతానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలకు సంబంధించిన ఆధారాల కోసం విచారణ చేపట్టారు. క్లూస్‌టీంకు వేలి ముద్రల ఆధారాలు లభించకుండా దొంగలు కారం పొడిని చల్లడం గమనార్హం. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

నవా బుపేట, ఏప్రిల్ 27 : మండలంలోని చాకలిపల్లి గ్రామంలో ఆదివారం ఓ ఇల్లు దగ్ధమై రూ.8లక్షల ఆస్తి నష్టమైన ఘటన చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన హరి జన లక్ష్మమ్మకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కాలిపోయింది. దీంతో ఇంటిలోని దాచుకున్న నగదు రూ.2లక్షలతో పాటు, ఇంట్లోని వస్తువులు, దుస్తులు అగ్నికి ఆహుతైపోయాయి. సుమారుగా రూ.8లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితురాలు లక్ష్మమ్మ తెలిపారు. దీంతో లక్ష్మమ్మ కుటుంబం నిరాశ్రయులుగా మారారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

బీహార్‌కు చెందిన కార్మికుడు మృతి

బాలానగర్, ఏప్రిల్ 27 : మండలంలోని గుండేడు శివారులోని ఓ పరిశ్రమలో బిహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. 2023 నుంచి పరిశ్రమలో కూలీగా పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన అద్వేస్‌ప్రసాద్ (50) గురువారం ఉదయం పరిశ్రమలో విధులు ముగించుకుని గదికి వెళ్లాడు. శుక్రవారం విధులకు హాజరు కాలేదు. ప్రసాద్ పక్క గదిలో నివాసం ఉండే తోటి కార్మికులు శనివారం రాత్రి7గంటల ప్రాంతంలో విధులు ముగించుకుని నివాసాలకు వెళ్లగా, ప్రసాద్ గది తలుపు మూసి ఉండటం గమనించి తలుపులు తట్టారు. తలుపులు తెరవగా గదిలో మంచంపై అద్వేస్‌ప్రసాద్ అచేతనంగా పడి ఉన్నారు. దీంతో గమనించి వైద్యులకు చూపించగా అప్పటికే ఆయన మృతిచెందాడు. పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై లెనిన్ ప్రాథమిక దర్యాప్తు అనంతరం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు.

బావిలో పడి వృద్ధుడు మృతి

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 27 : బావిలోపడి వృద్ధుడు మృతి చెందిన ఘటన అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జనిగే రాములు(75) శనివారం విరేచనాలు అవుతున్నట్లు తెలిపారు. ఆదివారం తెల్లవారు ముఝామున కూడా ఇంట్లో నుంచి భహిర్భూమికి వెళ్లినట్లు తెలిపారు. అయితే తెల్లవారిన తర్వాత రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. సమీపంలో ఉన్న బావి వద్దకు వెళ్లి ఆ బావిలోనే పడి మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని బయటకుతీసి ఇంటికి తరలించారు. మృతుడికి భార్య గతంలోనే మృతి చెందినట్లు, ఇద్దరుకుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

సమిష్టిగా ఎదుర్కొందాం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 27 : ఉగ్రదాడిని నిరసిస్తూ రెడ్‌క్రాస్ భవనంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం, అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం, టీఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం అశ్రునివాళి సభ నిర్వహించారు. ఏఐపీవోస్‌వో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఏఐపీవోస్‌వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒబేదుల్లా కొత్వాల్, రామకృష్ణ, ఏఐపీఎస్‌వో జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఖలీల్, సామాజిక వేత్త హనీఫ్‌అహ్మద్ పాల్గొని ప్రసంగించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 27 : ఒప్పంద అధ్యాపకులకు యూజీసీ వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని పీయూ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా ఆదివారం 9వ రోజుకు చేరుకుంది. ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు.

బిల్లులన్నీ విడుదల చేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 27 : ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ రాష్ట్రసీనియర్ నాయకులు కిష్టయ్య డిమాండ్ చేశారు. జిల్లాకమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి నాయకత్వ ఉద్యమ శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. సమావేశంలో జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, వెంకటేశ్, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాటు అమ్మబడును

★ మహబూబ్‌నగర్ పట్టణంలో (శ్రీనివాస కాలనీలో) 1461 గజాల ప్లాటు అమ్మకానికి కలదు. తూర్పు:30 ఫీట్ల రోడ్డు. పడమర: 40 ఫీట్ల రోడ్డు అనుకూలమైన వాతావరణంలో ఉన్నది. ఆసక్తి కలవారు సంప్రదించగలరు 9700018107.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గులాబీదండు ఎల్కతుర్తికే

- పల్లె పల్లెనుంచి తరలిన కార్యకర్తలు
- ఊరూరా బీఆర్ఎస్ జెండా విష్కరణ
- పాల్గొన్న మాజీఎమ్మెల్యేలు
- రహదారుల వెంట గులాబీమయమైన వాహనాలు

రజతోత్సవ సభకు తరలివెళ్తున్న ఊట్కూర్ మండల నాయకులు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 27 : ఎల్కతుర్తిలో రజతోత్సవ సభకు మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. మాజీజెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. ఓ రోజు ముందుగానే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి వార్డులలో తిరిగి జెండాలను ఆవిష్కరించారు.

వరంగల్ వైపు... వాహనాల వరద

బాలానగర్, ఏప్రిల్ 27 : రజతోత్సవ సభకు ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో గులాబీ జెండాలను ఎగురవేసి తరలివెళ్లారు. నాయకులు వెంకటా చారి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, నర్సింహులు, మంజ్యానాయక్, గోపినాయక్, గణేశ్‌గౌడ్, తిరుపతినాయక్, చెన్నారెడ్డి, లక్ష్మయ్య, లింగం తదితరులు వెళ్లారు.

భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవా బుపేట, ఏప్రిల్ 27 : మండలంలోని రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లారు. పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్, అబ్దుల్లా, యాదయ్యయాదవ్, భోజయా చారి, గోపాల్ గౌడ్, సత్యం, పురుషోత్తం, గోపాల్, చందర్‌నాయక్, రఘుగౌడ్, మెండె శ్రీను, కృష్ణగౌడ్, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, హన్మంతు తరలివెళ్లారు.

కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 27: రజతోత్సవ సభకు పాలమూర్ జిల్లానుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు కదిలారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపుమేరకు బీఆర్ఎస్ జెండా ఎగరవేసి ఎల్కతుర్తికి తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, శ్రీకాంత్‌గౌడ్, సుధాకర్, సత్తి, నాగేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు..

దేవరకద్ర, ఏప్రిల్ 27 : రజతోత్సవ సభకు బీఆర్ఎస్ నాయకులు ఎల్కతుర్తిలో సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ రమేశ్‌నాయక్ ఉన్నారు.

పల్లెల్లో గుభాలించిన గులాబీ జెండాలు

మహ్మదాబాద్/గండీడ్, ఏప్రిల్ 27 : రజతోత్సవ సభకు ఉమ్మడి మండలం నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఆయా గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించి సభకు తరలివెళ్లారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి జెండా ఎగురవేశారు. వెళ్లిన వారిలో శ్రీకాంత్‌యాదవ్, కర్ణంరాజు, దొబ్బలి ఆంజనేయులు, సత్యంసాగర్, రవీందర్‌రెడ్డి, బాలరాజు, భాస్కర్‌రెడ్డి, పాషా, గౌస్, హస్నొద్దీన్ తదితరులు ఉన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఏప్రిల్ 27 : ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి రజతోత్సవ సభకు మండలాధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో దాదాపు 2 బస్సులు, 20 కార్లలో బీఆర్ఎస్ నాయకులు వరంగల్‌కు తరలివెళ్లారు.

రెపరెపలాడిన బీఆర్ఎస్ జెండా

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి మండలంలోని రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్‌మాజీ ఎంపీపీ కొండ లక్ష్మయ్య, మాజీ జడ్పిటీసీ నరేందర్, రైతుబంధు మాజీమండల అధ్యక్షుడు రాజుయాదవ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నారు

కోస్గి, ఏప్రిల్ 27 : ప్రజలు మళ్లీ కేసీఆర్ తెలంగాణ సీఎం కావాలని కోరుకుంటున్నారని గ్రంథాల యాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణ అన్నారు. ఆదివారం రజతోత్సవ సభకు బయలుదేరే ముందు ఆయన శివాజీ కూడలిలో బీఆర్ఎస్ జెండాఆవిష్కరణ చేసి జైకేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, మోహన్ గౌడ్, సాయప్ప, సుభాశ్, మహేశ్‌గౌడ్ మధుసూదన్‌రెడ్డి, పోషప్ప, చెన్నప్ప, పాల్గొన్నారు.

ఊట్కూరు నుంచి..

ఊట్కూర్, ఏప్రిల్ 27 : రజతోత్సవ సభకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, యువజన మండలాధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అరవింద్‌కుమార్, అశోక్‌కుమార్ గౌడ్, పట్టణాధ్యక్షుడు వెంకట్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రెహమాన్, ఖాలిక్, రామలింగం గౌడ్, సురేశ్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణలో..

కృష్ణ, ఏప్రిల్ 27 : శివరాజ్ పాటీల్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

రెపరెపలాడిన గులాబి జెండా

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 27 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఎల్కతుర్తి సభకు జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములు, నాయకులు వెంకట్రాములు గౌడ్, శాంతకుమార్, చెన్నారెడ్డి, అలీషేర్, వెంకటప్ప, హన్మంతు, వెంకట్‌నాయక్, వెంకట్రాములు, కిష్టప్ప, విశ్వనాథ్, అరిఫ్, వాయిద్ తదితరులు వెళ్లారు.

ప్రజావ్యతిరేకతే బీఆర్ఎస్‌కు ఆదరణ

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, ఏప్రిల్ 27 : రజతోత్సవ సభకు చౌరస్తాలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి ర్యాలీని నిర్వహించారు. ప్రజావ్యతిరేక విధానాలే బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు. నియోజకవర్గం నుంచి 6వేల మంది వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, చంద్రమౌళి మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, నర్సింహగౌడ్, మాజీజెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ్మ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పొనకల్ మహమూద్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్, యాసీన్, సాధిక్ పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడడానికి పుట్టిందే గులాబీ జెండా

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ యాదవనగర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, ఏప్రిల్ 27 : తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటానికే గులాబీ పుటిందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్‌లో నాలుగోవార్డు, గుడిగండ్ల గ్రామంలో గులాబీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని చిట్టెం హాజరై జెండాను ఆవిష్కరించారు. ఎల్కతుర్తిలో రజతోత్సవ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి గులాబీ దండును భారీసంఖ్యలో తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, పట్టణాధ్యక్షుడు చిన్నహనుమంతు, నాయకులు రాజుల ఆసిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, ప్రతాపరెడ్డి, ఉన్నారు.

కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు ఎండగడుతాం

- పేట జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి

పేటలో జెండా ఎగురవేస్తున్న రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, మరికల్, ఏప్రిల్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాల్లో ఎండగడుతామని పేట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చలో వరంగల్ కార్యక్రమంలో భాగంగా మరికల్ మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పేట పట్టణం తోపాటు నియోజకవర్గం నుంచి మొత్తం 30 బస్సులు, 155 వాహనాల్లో 3,300 మంది తరలివెళ్లారు. సింగారం చౌరస్తా వద్ద ఉన్న జిల్లా పార్టీ కార్యాలయం నుంచి వాహన శ్రేణిని రాజేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

జడ్చర్ల నుంచి వరంగల్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవాబ్‌పేట నుంచి వరంగల్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలమూరు నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవానికి బయలుదేరుతున్న జమిస్తాపూర్ బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర : రజతోత్సవ సభకు వెళ్తున్న కార్యకర్తలు

మహ్మదాబాద్ నుంచి సభకు తరలిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభకు బస్సులో వెళ్లిన గుడిగండ్లకు చెందిన నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు

వరంగల్‌కు తరలివెళ్తున్న మరికల్ మండల నాయకులు

సభకు బయలుదేరిన చిట్యాల గ్రామ బీఆర్ఎస్ నాయకులు

ధన్వాడ నుంచి వరంగల్‌కు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తపల్లిలో నినాదాలతో సభకు బయలు బీఆర్ఎస్ శ్రేణులు

ధన్వాడలో తాగునీటి కష్టాలు

ధన్వాడ, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులుగా మీషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ కాలనీ, మారు తీగర్ ప్రాంతాల్లో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావుకు నీటి కష్టాలు గురించి తెలుపడంతో వెంటనే గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. అధికారులు స్పందించి మీషన్ భగీరథ నీటిని వెంటనే సరఫరా చేయాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టుకుంటున్న ప్రజలు

నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 27 : మధ్యప్రదేశ్‌లో మే 23 నుంచి 31వ తేది వరకు జరిగే జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ క్రీడాకారుల ఎంపికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహించారు. అండర్16 సబ్ జూనియర్స్ నుంచి బాలికలు 25, బాలురు 30 మంది ఎంపికైనట్లు నెట్‌బాల్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు విక్రమాదిత్యరెడ్డి, కార్యదర్శి ఖాజా ఖాన్‌తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు